బదిలీ అధికారులకు సన్మానాలు

మేనేజర్ సాయిప్రసాద్‌ను సన్మానిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 24 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-7 గని మేనేజర్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న సాయిప్రసాద్‌ను శనివారం గనిపై నాయకులు, కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి తొంగల రమేశ్, ఆర్గనైజర్ బానోత్ రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆర్కే-6 గని డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న ప్రసాదరావును గనిపై మేనేజర్ తిరుపతి, ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య సన్మానించారు. ఇక్కడ గని సేఫ్టీ ఆఫీసర్ కాదాసి శ్రీనివాస్, వెల్ఫేర్ ఆఫీసర్ సునిల్‌కుమార్, ఈఈలు మహేశ్, శ్యామ్, క్లర్కులు రాధాకృష్ణ, సంతోష్, నజీర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వోటూ జీఎంకు సన్మానం..

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 24 : శ్రీరాంపూర్ ఎస్‌వోటూ జీఎంగా పనిచేసి బదిలీపై వెళ్తున్న రఘుకుమార్‌ను శనివారం జీఎం సంజీవరెడ్డి, డీవైజీఎం అరవిందరావు ఘనంగా సన్మానించారు. అలాగే ఆర్కే-7గని మేనేజర్‌గా పనిచేస్తున్న సాయిప్రసాద్‌ను ఆర్జీ-1 ఏరియా క్వాలిటీ మేనేజర్‌గా బదిలీ చేయగా, జీఎం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఏజీఎం మురళీధర్, పీవో ఎం శ్రీనివాస్, ఏజెంట్లు గోపాల్‌సింగ్, రాముడు, చిరంజీవులు, క్వాలిటీ ఇన్‌చార్జి వెంకటేశ్వర్‌రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్‌రావు, డీజీఎం యాదయ్య, ఎస్‌వోఎం కే వెంకటరామారావు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

భీమారం, ఫిబ్రవరి 24 : పోలంపల్లి గ్రామంలో జగిత్యాల జిల్లా పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు క్షేత్రసాథయి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఇక్కడి రైతులకు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషాత్మక తులనం, సామాజిక వనరులు, ప్రిఫరెన్స్ ర్యాంకింగ్, సమస్యల చెట్టు కాలక్రమం తదితర అంశాలపై ముగ్గులు వేసి అవగాహన కలిపంచారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త శివకృష్ణ, నాగరాజు, ఏఈవో అరుణ్ కుమార్, పొలాస విద్యార్థులు అక్బర్‌ఖాన్, బీ మనోజ్, ఏ విశాల్, కే ప్రణయ్, ఎండీ ఉబేద్, అరుణ్ గౌడ్, బీ శ్రీధర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల ఏసీసీ : అమ్మవార్లను వనంలోకి తీసుకెళ్తున్న గిరి పూజారి కృష్ణ దొర

సీసీసీ నస్పూర్ : సీసీసీలోని సమ్మక్క గద్దె వద్ద పూజలు చేస్తున్న జీఎం సంజీవరెడ్డి, అధికారులు

రామకృష్ణాపూర్ : సమ్మక్క-సారలమ్మ దేవతలకు వీడ్కోలు పలికి వనానికి తీసుకు వెళుతున్న పూజారులు

తల్లీ వెళ్లొస్తాం.. మళ్లొస్తాం..

- మూడు రోజుల పాటు ఘనంగా ఉత్సవాలు
- ప్రశాంతంగా ముగిసిన జాతర
- మొక్కులు చెల్లించుకొని తిరుగుపయనమైన భక్తులు

మంచిర్యాల ఏసీసీ : అమ్మవార్లను దర్శించుకుంటున్న భక్తులు

చెన్నూర్ టౌన్, ఫిబ్రవరి 24 : సమ్మక్క-సారలమ్మ జాతర అంగరంగవైభవంగా ముగిసింది. మూడు రోజుల పాటు భక్తులు పెద్ద సంఖ్యలో గద్దెల వద్ద బంగారం (బెల్లం) సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లా కేంద్రంలోని గోదావరి తీరం, లక్షెట్టిపేట మండలంలోని ఇటిక్యాల, ఆర్కే-1 ప్రాంతం, మందమర్రి, బెల్లంపల్లి, చెన్నూర్‌తో పాటు పలు మండలాల్లో జాతర ప్రశాంతంగా ముగిసింది. సమ్మక్క, సారలమ్మ గద్దెల చుట్టూ భక్తులు ప్రదక్షిణలు చేశారు. ఒడిబియ్యం, నిలువెత్తు బంగారం సమర్పించారు. శనివారం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజు వన ప్రవేశం చేశారు. దీంతో భక్తులు తమ ఊర్లకు తిరుగుపయనమయ్యారు. 'తల్లీ వెళ్లొస్తం.. మళ్లొస్తం.. సల్లంగా చూడమ్మా' అని వేడుకుంటూ వెనుదిరిగారు.

జిల్లా కేంద్రంలో..

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 24 : జిల్లా కేంద్రంలోని గోదావరి తీరాన తల్లుల వన ప్రవేశంతో జాతర ముగిసింది. ఉదయం 10 గం టల ప్రాంతంలో గిరి పూజారి కృష్ణ దొర బృం దం ఆధ్వర్యంలో వారి సాంప్రదాయాల ప్రకా రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవార్లను వనంలోకి తీసుకవెళ్లారు. మూడు రోజుల పాటు పెద్ద ఎత్తున సాగిన ఈ జాతరలో నాలుగోరోజూ భక్తులు తరలివచ్చి, గోదావరిలో పుణ్యస్నానాలు చేసి, అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అక్కడే వంటవార్పు చేసుకున్నారు. నాలుగు రోజులు సేవలో మునిగిపోయిన కమిటీ సభ్యులు, ఎన్‌సీసీ సిబ్బంది, వలంటీర్లు ముక్కులు తీర్చుకున్నారు.

సీసీసీ నస్పూర్‌లో..

సీసీసీ నస్పూర్, ఫిబ్రవరి 24 : సీసీసీ ముక్కిడి పోచమ్మ ఆలయం వద్ద సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మక్క-సారలమ్మ జాతర వేడుకలు ఘనంగా జరిగాయి. సింగరేణి కార్మికులు, కార్మికేతరులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం సమ్మక్క-సారలమ్మ దేవతల వన ప్రవేశం సందర్భంగా ఏరియా జీఎం సంజీవరెడ్డి, అధికారులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రఘుకుమార్, డీజీఎం పర్సనల్ అరవిందరావు, ఏజెంట్ రాముడు, సీనియర్ సెక్యూరిటీ అధికారి మురళీమోహన్, సీనియర్ పీవో కాంతారావు, ఆలయ పూజారి సాతూరి రమేశ్, జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్‌లో..

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 24 : మండలంలోని ఆర్కే1ఏ గని సమీపంలోని పాల వాగు ఒడ్డున వనదేవతలకు మందమర్రి ఏరియా ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి పూజలు నిర్వహించారు. పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా ఇంజినీర్ నాగరాజు, ఆర్కే ఓసీ పీవో గోవిందరావు, ఆర్కే-1ఏ గని మేనేజర్ జయంత్‌కుమార్, అధికారులు, ఏఐటీయూసీ నాయకులు అక్బర్‌అలీ, బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఆంజనేయులు, పిట్ కార్యదర్శి సురమల్ల వినయ్, నాయకులు సంజయ్‌కుమార్, గోపురాజం పాల్గొన్నారు.

గద్దెలెక్కిన వన దేవతలు..

కన్నెపల్లి, ఫిబ్రవరి 24 : కన్నెపల్లి మండలం గొల్లగట్టు గ్రామ శివారులో సమ్మక్క-సారలమ్మ జాతర శనివారం ఘనంగా ప్రారంభమైంది. డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో వనం నుంచి సమ్మక్క-సారలమ్మను పూజారులు గద్దెలపైకి తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తులాభారాలతో మొక్కులు చెల్లించుకున్నారు. కోళ్లు, మేకలను బలిచ్చారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా జాతర నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆదివారం కూడా జాతర జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

సమ్మక్క-సారలమ్మను గద్దెలపైకి తీసుకువస్తూ..

సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించాలి

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 24 : సర్ సీవీ రామన్ కనుగొన్న రామన్ ప్రభావానికి గుర్తుగా ఈ నెల 28న అన్ని పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య తెలిపారు. పాఠశాలల్లో సైన్స్ కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులకు ఆసక్తి పెంచే కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో విజేతలకు విద్యార్థులకు పేరెంట్స్ కమిటీ, స్థానికుల సహకారంతో ప్రోత్సాహకాలు అందజేయాలని సూచించారు.

పాఠశాల స్థాయిలో నిర్వహించే కార్యక్రమాలు..

విద్యార్థులకు పాఠశాలస్థాయిలో వ్యాసరచన, క్విజ్, సైన్స్ సెమినార్, చిత్రలేఖనం, సైన్స్ పుస్తక ప్రదర్శన, సైన్స్ పరికరాల ప్రదర్శన, ప్రయోగ ప్రదర్శనలు, బోధనాభ్యాసన సామగ్రి తయారీ, సైన్స్ ప్రాజెక్టులు, శాస్త్రవేత్తలపై ఉపన్యాస కార్యక్రమాలు, విజ్ఞాన మేళ, సైన్స్ రంగోళి వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డీఈవో తెలిపారు. వీటి ఫొటోలు, వీడియోలు, డాక్యుమెంటేషన్ వివరాలు మార్చి 2వ తేదీలోగా మెయిల్ (dsomncl@gmail.com)కు పంపించాలని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి మధుబాబు(98495 50200)ను సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రశాంతంగా టీసీసీ పరీక్ష

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 24 : టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) డ్రాయింగ్ లోయల్ అండ్ హయ్యర్ పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో యాదయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, సినిమావాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో ఉదయం 343 మందికిగాను 250 మంది, మధ్యాహ్నం 343 మందికి గాను 249 మంది విద్యార్థులు హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాలను ఏసీజీఈ దామోదర్ రావు పరిశీలించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 24 : 33కేవీ లైన్ మరమ్మతుల కారణంగా మంచిర్యాల పట్టణంలోని ఏసీసీ, రాజీవ్‌నగర్ సబ్ స్టేషన్ల పరిధిలో ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీఈ రేగుంట స్వామి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నోటిఫికేషన్ సవరించాలి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 24 : సింగరేణిలో జేఎంఈటీలుగా చేరిన, హెడ్ ఓవర్‌మన్స్ 2వ క్లాస్ అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారితో యాజమాన్యం అండర్ మేనేజర్లుగా, మైనింగ్ ఇంజినీర్లుగా భర్తీ చేయాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ఉపాధ్యక్షుడు జే శంకర్‌రావు డిమాండ్ చేశారు. లేదా ఇంతముందు మైనింగ్ నిబంధనల ప్రకారం సంస్థలో పనిచేస్తున్న వారికి 40 శాతం, బయటి వారికి 60 శాతం రిజర్వేషన్ ద్వారా నియమించేలా నోటిఫికేషన్ సవరించాలని తమ యూనియన్ ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్ కోరారని తెలిపారు. వెంటనే నోటిఫికేషన్ సవరించాలని డిమాండ్ చేశారు. సంస్థలో పనిచేసిన వారికి సంస్థపై, పని విధానంపై అనుభవం ఉంటుందన్నారు. దీన్ని యాజమాన్యం పరిగణలోకి తీసుకొని నియామకాలు చేపట్టాలని కోరారు.

ఒకరి అదృశ్యం

బోలా అధిర్ సర్కార్(ఫైల్)

కన్నెపల్లి, ఫిబ్రవరి 24 : లక్ష్మీపూర్ గ్రామంలోని కమలాపూర్ ప్రాజెక్టు వద్ద గల చేపల పెంపకం ప్రాజెక్టు వాచ్‌మన్‌గా పనిచేస్తున్న బోలా అధిర్ సర్కార్ ఈ నెల 22న అదృశ్యమైనట్లు భీమిని పోలీసులు తెలిపారు. మహారాష్ట్రలోని చంద్రాపూర్‌కు చెందిన బోలా అధిర్ సర్కార్, 4 నెలల క్రితం లక్ష్మీపూర్ శివారులో కాగజ్‌నగర్‌కు చెందిన వశీంఖాన్ అనే వ్యక్తి నిర్వహిస్తున్న చేపల పంపెకం ప్రాజెక్టు వద్ద వాచ్‌మన్‌గా చేరాడు. ఈ క్రమంలో ఈ నెల 22న సాయంత్రం నిత్యావసర సరుకుల కోసం భీమినికి వెళ్తున్నాని చెప్పి ఇంటికి తిరిగిరాలేదు. ఎంత వెతికినా ఆచూకీ లభించక పోవడంతో శనివారం అధిర్ తల్లి రంజితా సర్కార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసికుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

11 మంది బైండోవర్

కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ అఫ్జలొద్దీన్

నెన్నెల, ఫిబ్రవరి 24 : నకిలీ పత్తి విత్తనాల కేసులో పాత నేరస్తులకు బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలొద్దీన్ కౌన్సెలింగ్ ఇచ్చారు. స్పూరీయాస్ సీడ్స్ కేసులో పాత నేరస్తులు అక్రమంగా విత్తనాలను విక్రయించవద్దన్నారు. బీజీ 3 విత్తనాల వల్ల రైతులకు నష్టం వస్తుందని తెలిపారు. అనుమతి లేని విత్తనాలను తీసుకువచ్చి, విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిషేధిత గ్లైఫోసెట్ మందులు కూడా విక్రయించవద్దని సూచించారు. వాతావరణంతో పాటు ప్రజల ఆరోగ్యం నశిస్తుందన్నారు. 11 మంది పాత నేరస్తులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసి, రూ.లక్ష పూచికత్తు తీసుకున్నట్లు వివరించారు.

దొంగల బీభత్సం

చెన్నూర్ టౌన్, ఫిబ్రవరి 24 : ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని అదునుగా చూసుకొని దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. చెన్నూర్ పట్టణంలోని విశ్వకర్మ కాలనీకి చెందిన బ్రహ్మయ్య ఇంట్లో శనివారం దొంగలు చొరబడ్డారు. సుమారు రెండు తులాల బంగారం, రూ.40 వేల నగదు ఎత్తుకెళ్లారు. బాధితులు సమాచారం అందించడంతో పోలీసులు వచ్చి, వేలిముద్రలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. అలాగే పట్టణంలోని ఆదర్శ కాలనీకి చెందిన ముల్కల వీరారెడ్డి తన పక్కింటి వారితో కలిసి రెండు రోజుల క్రితం మేడారం జాతరకు వెళ్లాడు. ఇంటికి తాళం ఉండడంతో దొంగలు తమ పనిపూర్తి చేసుకున్నారు.

మహిళ ఆత్మహత్య

జన్నారం, ఫిబ్రవరి 24 : మురిమడుగు గ్రామానికి చెందిన రత్నం ఐశ్వర్య(21) పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. ఐశ్వర్యకు రెండేండ్ల క్రితం వివాహం జరుగగా, మనస్పర్థలతో విడాకులు తీసుకున్నారు. కానీ, ఆమె భర్త రెండు నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు. అప్పటి నుంచి ఐశ్వర్య మనస్థాపంతో బాధపడుతున్నది. కాగా, శనివారం ఉదయం ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందు తాగి బాత్రూంలో అపస్మారక స్థితిలో పడిఉన్నది. వెంటనే దవాఖానకు తీసుకెళ్లగా, పరిస్థితి విషమంగా ఉండడంతో లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, చికిత్స పొందుతూ మృతిచెందింది. ఐశ్వర్య తల్లి గంగారాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★ త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

ప్లాట్లు కొనబడును

★ హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

CHANGE OF NAME

★ I, POLSETTI MARIYANRAJU (Old Name), R/o. 26-5-124, Radagambala Basthi, Bellampally-504 251. Changed My Name as POLISETTI MARIYANRAJU (New), S/o. Polisetti Lourdaiah.
NT-311954

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

దారులన్నీ గంగాపూర్ వైపే

తాండూర్, వేమనపల్లి మండలాల నుంచి తరలిన భక్తులు

తాండూర్: గంగాపూర్ జాతరకు వెళ్తున్న భక్తులు

తాండూర్, ఫిబ్రవరి 24 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గంగాపూర్‌లో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి జాతరకు తాండూర్ మండలం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివెళ్లారు. మూడు రోజులపాటు కొనసాగే ఉత్సవాల్లో భాగంగా శనివారం రథోత్సవం, స్వామివారి దర్శనానికి బయల్దేరారు. తాండూర్ ఐబీ బస్‌స్టాప్ నుంచి ఆర్టీసీ బస్సులు, ఆటోలు, సొంత వాహనాల తో గంగాపూర్ జాతరకు చేరుకుంటున్నారు. రెండో తిరుపతిగా పిలువబడే గంగాపూర్ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం.

వేమనపల్లి నుంచి..

వేమనపల్లి, ఫిబ్రవరి 24 : వేమనపల్లి మండల కేంద్రంతో పాటు నీల్వాయి, జిల్లెడ, బుయ్యారం, నాగారం తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు జాతరకు తరలివెళ్లారు. వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి ప్రజలు ఆటోలు, బైకుల్లో పెద్ద సంఖ్యలో బయల్దేరారు. దీంతో ఎటు చూసినా జాతరకు వెళ్తున్న వారే కనిపించారు.

కలమడుగులో హోమం

జన్నారం, ఫిబ్రవరి 24 : మండలంలోని కలమడుగు శ్రీ నరనారాయణస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ఆవరణలో శనివారం 18 హోమగుండాల్లో 41 జంటలతో వేదపండితులు హోమం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వై స్వదేశీరావు, యాదగిరి శేఖర్‌రావు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటిగూడ గీతామాత వ్యవస్థాపకులు మౌనస్వామి, పూజారి కాకర నర్సయ్య, కైరం కిషన్‌గౌడ్, రాజాగౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కలమడగులో శ్రీనరనారాయణస్వామి దేవాలయంలో హోమం చేస్తున్న భక్తులు

ప్రత్యేక జీపీ కోసం ప్రజాభిప్రాయ వేదిక

కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజలు

తాండూర్, ఫిబ్రవరి 24 : ఐబీ, సుభద్ర కాలనీ గ్రామాలు కలిపి ప్రత్యేక జీపీ ఏర్పాటు విషయంపై శనివారం తాండూర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అధికారులు, నాయకులు, ప్రజలతో ప్రజాభిప్రాయ వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. తాండూర్ జీపీ పరిపాలన తమకొద్దని, తమ గ్రామాలను నూతన జీపీగా ఏర్పాటు చేయాలని ఐబీ, సుభద్ర కాలనీ ప్రజలు ముక్తకంఠంతో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జీపీని విభజించవద్దని మరి కొన్ని గ్రామాలు కలుపుకొని మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలని తాండూర్ ప్రజలు కోరారు. దీంతో ప్రత్యేకాధికారి, ఎంపీడీవో పీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల దిశానిర్దేశాల మేరకు నాయకులు, ప్రజల ఆధ్వర్యంలో ఐబీ, సుభద్ర కాలనీ నూతన పంచాయతీపై ప్రజాభిప్రాయాన్ని సేకరించేందుకు గ్రామసభ నిర్వహిస్తామన్నారు. సభలో అందరి అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సిరంగి శంకర్, ఎంపీవో సత్యనారాయణ, కార్యదర్శి తపాస్‌కమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన డీఆర్డీవో



కూలీలతో మాట్లాడుతున్న డీఆర్డీవో, ఏపీవో

హాజీపూర్, ఫిబ్రవరి 24 : మండలంలోని రాపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో ఉపాధి హామీలో భాగంగా నిర్మిస్తున్న మట్టి రోడ్డు పనులు, ఆయా గ్రామాల్లోని నర్సరీల్లో నిర్వహిస్తున్న పనులను శనివారం డీఆర్డీవో కిషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పనికి ఉదయం 7 గంటల్లోగా రావాలని సూచించారు. రోజువారీ కూలీ రూ.272 వచ్చేలా పని చేయాలన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలను చేపట్టిన తర్వాత మండలంలోని ఈజీఎస్ కార్యాలయానికి వచ్చి డీఆర్డీవోను ఏపీవో మల్లయ్య, కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, కార్యదర్శులు, టీఏలు, ఈసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజయోగ సేవా కేంద్రం ప్రారంభం

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 24 : మంచిర్యాల పట్టణంలోని హైటెక్ సిటీ -2లో శనివారం రాజయోగ సేవా కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా హైదరాబాద్ నుంచి వచ్చిన రాజయోగిని బ్రహ్మకుమారి శీల, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జడ్జీలు రమేశ్, సంపత్ హాజరయ్యారు. శివరాత్రి పతాకావిష్కరణ చేశారు. ఈ సేవా కేంద్రం ద్వారా ప్రజలకు ఆధ్యాత్మిక రహస్యాలు, ఏకాగ్రత, శుభ భావన కలిగి ఉండేలా అనేక రకాల శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు మంచిర్యాల ఇన్‌చార్జి బ్రహ్మకుమారి రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, జగిత్యాల, వేములవాడ, గోదావరిఖని ప్రాంతాల నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణం

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 24 : మందమర్రి మండలం బొక్కలగుట్టలోని రుష్యమూక పర్వతంపై కొలువైన శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. వేదపండితుడు బాణాల నరసింహచారి మంత్రోచ్ఛరణలతో సల్లూరి రజనీకర్-ప్రవంతి, భారత సురేశ్-వనిత, కొమ్ము రాజన్న-లక్ష్మి దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్న భక్తులు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

దేవేందర్ రెడ్డి

సాహిబ్

చెన్నూర్ రూరల్, ఫిబ్రవరి 24 : కత్తరశాల బ్రిడ్జి సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారని సీఐ రవీందర్ తెలిపారు. ఓత్కులపల్లికి చెందిన ఆర్ఎంపీ దేవేందర్ రెడ్డి (42) ఇంట్లోని ఫ్రిజ్ రిపేర్‌కు వచ్చింది. కాగా, చెన్నూర్ నుంచి మెకానిక్‌లు సాహిబ్ (20), హబీద్, దేవేందర్ రెడ్డి వేర్వేరుగా బైక్‌లపై వెళ్తున్నారు. ఈ క్రమంలో అంగ్రాజ్‌పల్లి నుంచి చెన్నూర్ వస్తున్న బొలేరో వాహనాన్ని ఢీ కొట్టారు. దీంతో తీవ్రగాయాలపాలైన దేవేందర్ రెడ్డి, సాహిబ్ అక్కడికక్కడే మృతిచెందారు. హబీద్‌కు తీవ్రగాయాలవగా, మెరుగైన చికిత్స కోసం మంచిర్యాలకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మోడల్ కళాశాలలో వీడ్కోలు సమావేశం

కాసిపేట, ఫిబ్రవరి 24 : కాసిపేట తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాలలో శనివారం వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫస్టియర్ విద్యార్థులు సెకండియర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపాల్ నాగ మల్లయ్య అధ్యక్షతన పలువురు అతిథులు, అధ్యాపకులు విద్యార్థులకు పరీక్షలపై పలు సలహాలు, సూచనలు చేశారు. ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో నాగరాజు, ఎస్ఎంసీ చైర్మన్ కూకట్ల రాజేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఫిర్యాదులపై విచారణ

జైపూర్, ఫిబ్రవరి 24 : మండలంలోని రామరావుపేట శివారులో నిర్మిస్తున్న ఓ రైస్ మిల్లు నిర్మాణానికి అనుమతులు లేకుండా సింగరేణి ఓపెన్‌కాస్టు మట్టి తరలింపుపై, ఇందారంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కెమికల్ ప్లాంట్‌పై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు శనివారం రామారావుపేట, ఇందారం పంచాయతీల్లో వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేపట్టారు. రామారావుపేట శివారులో రైస్‌మిల్‌ను సందర్శించి అన్ని అనుమతులు తీసుకున్న తర్వాతే పనులు కొనసాగించాలని వారికి సూచించారు. అలాగే నజీర్‌పల్లిలో కెమికల్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఇంకుడుగుంతను నిర్మించి మురుగు నీటిని అందులోకి మళ్లించాలని నిర్వాహకులకు సూచించారు. ఎంపీవో అనిల్, పంచాయతీ కార్యదర్శి సుమన్ తదితరులు పాల్గొన్నారు.